epaper.eenadu.net

# మత్తు రహిత గ్రామాలుగా మారుద్దాం



గద్వాల : హాజరైన ప్రజా ప్రతినిధులు

**గద్వాల గ్రామీణం, న్యూస్‌టుడే :** డ్రగ్స్, గంజాయి ఉత్పత్తి, సరఫరా, రవాణాను గుర్తించి అరికట్టడంలో గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు సహకరించి వాటి నివారణకు కృషి చేయాలని గద్వాల సీఐ షేక్ మహబూబ్‌బాషా అన్నారు. సోమవారం గద్వాలలోని హరితహోటల్‌లో మండలంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులకు గుట్కా, గంజాయి, గుడుంబా, గ్యాంబ్లింగ్ నిషేధంపై నిర్వహించిన అవగాహన సదస్సులో సీఐ పాల్గొని మాట్లాడారు. ఎస్సై ఆనంద్, ఆయా గ్రామాల సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

**ఉండవల్లి :** గ్రామాల్లో గంజాయి, గుట్కా, గుడుంబా, గ్యాబ్లింగ్ వంటివి లేకుండా నవ సమాజానికి నాంది పలుకుదామని సీఐ సూర్యానాయక్ అన్నారు. ఉండవల్లి ఠాణా వద్ద 4జీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు ప్రాధాన్యతను వివరించారు. ఎస్సై జగన్‌మోహన్, ఏఎస్సై అయ్యన్న, సర్పంచులు లోకేశ్వర్ రెడ్డి, శేషన్‌గౌడ్, బజారన్న, శివరాములు, నరేందర్‌నాయుడు, మద్దమ్మ, ఎంపీటీసీ రాజశేఖర్ పాల్గొన్నారు.

**రాజోలి :** గంజాయి, గుట్కా, గుడుంబాలు గ్రామాల్లో అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ లెనిన్ అన్నారు. సోమవారం ఠాణా పరిధిలోని తుమ్మిళ్ల, బుడమర్సు గ్రామాల్లో మత్తు పదార్థాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

**ఇటిక్యాల :** యువత మత్తుకు బానిస కావద్దని ఇటిక్యాల ఎస్సై గోకారి సూచించారు. మండలంలోని వావిలాలలో గుట్కా, గుడుంబా, గంజాయి, గ్యాంబ్లింగ్ వ్యవసనాలకు యువత అలవాటు పడకుండా తీసుకోవాల్సిన జాగ్రతలపై అవగాహన కల్పించారు.

**శాంతినగర్ :** శాంతినగర్ పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఎస్సై శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులకు మత్తు మందుల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పుర ఛైర్‌పర్సన్ కరుణ, వైస్ ఛైర్మన్ సుజాత, సర్పంచులు, కౌన్సిలర్‌లు పాల్గొన్నారు.

Date : 01/02/2022 EditionName : TELANGANA( JOGULAMBA GADWAL ) PageNo :